రంగవల్లులు.. భోగి మంటలు



తెల్లవారకముందే భోగి మంటలతో సంక్రాంతి పండుగకు సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల వాసులు స్వాగతం పలికారు. పల్లె సంస్కృతికి అద్దం పట్టేలా అపార్ట్‌మెంట్ల ముందు వేసిన రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో యువతులు, మహిళలు పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు.

–సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం



రంగవల్లులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సాయన్న



వారాసిగూడలో కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న దుకాణాలు



దివ్యాంగ మహిళలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



భోగిమంటల కార్యక్రమంలో పాల్గొన్న జంపన్న ప్రతాప్ కాలనీవాసులు



తన నివాసం వద్ద భోగి మంటలు వేసిన శేషుకుమారి



పతంగులను పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి



ముగ్గులు వేస్తున్న చిన్నారులు



బ్రాహ్మణ బస్తీలో భోగి మంటలు



జెక్‌కాలనీ లక్ష్మీనివాస్ అపార్ట్‌మెంట్ భోగి మంటలు

ఆహార పంపిణీలో ఎఫ్‌సీఐ కృషి అభినందనీయం



మొక్కలు నాటుతున్న సోమాద్రి హిమబిందు

సనత్‌నగర్: దేశంలో ఆహార కొరత ఏర్పడకుండా భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) ఉద్యోగులు చేస్తున్న కృషి అభినందనీయమని మంచిర్యాల జిల్లా జూనియర్ సివిల్ జడ్జి సోమాద్రి హిమబిందు అన్నారు. ఎఫ్‌సీఐ 59వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సనత్‌నగర్‌లోని ఎఫ్‌సీఐ గోదాముల ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏజీఎం డాక్టర్ రాజన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార పంపిణీ చేయడం కత్తిమీద సాములాంటిదని అలాంటి ఆహార కొరత సమస్య తలెత్తకుండా చేయడంతో పాటు భవిష్యత్‌లో సైతం సమస్య ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు నిల్వలు ఉంచుతుండడం శుభపరిణామం అన్నారు. అంతకముందు సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ముత్తుయాదవ్‌తో కలిసి ఆమె ఎఫ్‌సీఐ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ సెక్యూరిటీ విభాగం మేనేజర్ సుధాకర్‌రావు, ఎస్.కామాక్షి ప్రసాద్, చంద్రనాయక్, మంజుల, అరుణ్ వి.నాయక్, బాలమణి, ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు సలీం అహ్మద్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

19న భావ ప్రకటన స్వేచ్ఛపై చర్చ

ఉస్మానియా యూనివర్సిటీ: ఈ నెల 19న భావ ప్రకటన స్వేచ్ఛ–మూకస్వామ్యం సమకాలీన పరిస్థితులు అనే అంశంపై చర్చ జరగనున్నట్లు తెలిపారు.

జంతుశాస్త్రంలో రాణికి డాక్టరేట్



పట్టా అందుకుంటున్న డాక్టర్ రాణి



పి.అవినాష్ గోయల్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ జంతుశాస్త్రం విభాగంలో ఎస్.రాణికి పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. ప్రొ.ఏవీ రాజశేఖర్ పర్యవేక్షణలో ఎకోలజికల్ స్టడీస్ ఆఫ్ కొటపల్లి లేక్ అండ్ ఇంపాక్ట్ ఆఫ్ మెటల్స్ ఆన్ ప్లాంక్టానిక్ డైవర్సిటీ అనే అంశం పై పరిశోధనకు డాక్టరేట్ లభించినట్లు చెప్పారు.వికారాబాద్ జిల్లాకు చెందిన రాణి మహాత్మాజ్యోతిరావు పూలే పాఠశాలల్లో టీచర్ ఉద్యోగం చేస్తున్నారు. తన పరిశోధనకు సహకరించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

అవినాష్ గోయల్‌కూ..

ఓయూ ఎంబీఏ విభాగం విద్యార్థి పి.అవినాష్ గోయల్‌కు పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. సీనియర్ అధ్యాపకులు ప్రొ.వెంకటయ్య పర్యవేక్షణలో రిక్రూట్‌మెంట్ ప్రాక్టిసెస్ అండ్ సెలక్షన్ ఆఫ్ ఎంప్లాయీస్ ఇన్ ఐటీ ఇండస్ట్రీ–ఏ స్టడీ ఆఫ్ సెలక్ట్ కంపెనీస్ ఇన్ హైదరాబాద్ అనే అంశం పై పరిశోధనకు పీహెచ్‌డీ డాక్టరేట్ లభించినట్లు తెలిపారు.

రూ.3 కోట్లతో ఏ,బీ హాస్టళ్లకు మరమ్మతులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్‌లో మూతబడిన పాత హాస్టల్ భవనాలకు మరమ్మతులు పనులు ప్రారంభించనున్నారు. నాలుగేళ్ల క్రితం మూసివేసిన గోదావరి హాస్టల్ (ఏ–హాస్టల్), గత ఏడాదిగా మూతబడిన భగిరథ హాస్టల్(బీ–హాస్టల్) భవనాలను సుమారు రూ.3 కోట్ల వ్యయంతో మరమ్మతులు చేపటి విద్యుత్తు కోసం సోలార్‌షీట్లను అమర్చనున్నట్లు అధికారులు తెలిపారు. యూనివర్సిటీ క్యాంపస్ సైన్స్ కాలేజీ గణితశాస్త్రం విభాగం ఎదుటనున్న ఖాళీ స్థలంలో గార్డెన్‌ను ఏర్పాటు చేసి శతాబ్ది ఉత్సవాల పైలాన్ నిర్మాణం పనులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్ట్స్ కాలేజీ భవనం మరమ్మతు పనులను కూడా త్వరలో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

మెడకు మాంజా చుట్టుకుని గాయాలు

సనత్‌నగర్: ఓ వ్యక్తి మెడకు మాంజా చుట్టుకొని గాయాలైన ఘటన సనత్‌నగర్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. బహదుర్‌పురాకు చెందిన నగేష్ శనివారం ఫతేనగర్ ఫ్లై ఓవర్‌పై నుంచి వెళ్తుండగా మాంజా మెడకు చుట్టుకోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా నగేష్ పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

వైభవం.. గోదాదేవి కల్యాణోత్సవం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

చిలకలగూడ: మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చిలకలగూడలోని పలు ఆలయాల్లో గోదాదేవి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. ఆలయాలను వివిధ రకాల పువ్వులు, విద్యుత్‌దీపాలతో అలంకరించి, మేళతాళాలు, బాజాభజంత్రీలు, వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. నామాలగుండు కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో చైర్మన్ నోముల ప్రకాశరావు, ఇందిరాదేవి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈఓ రాజేష్ కుమార్, ఆలయ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అమీర్‌పేటలో..

అమీర్‌పేట: సంక్రాంతిని పురస్కరించుకుని శనివారం అమీర్‌పేటలో గోదా రంఘనాథ స్వామి తిరుకల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్‌ఆర్‌నగర్‌లోని శ్రీ దేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన నివాసంలో గోదా కల్యాణమహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కుమార్‌గౌడ్, నాయకులు నర్సింహ, ప్రభు, అంబికాకృష్ణ పాల్గొన్నారు.